మహా సిటీ

# నమస్తే NRI .నెట్

World Digital News Portal For NRI Telugus

జూలై, 2023 సంపుటి 13 , సంచిక 2

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc



TELUGU ASSOCIATION OF NORTH AMERICA

23rd TANA NATIONAL CONFERENCE

July, 7,8 & 9, 2023

Pennsylvania Convention Center, Philadelphia

TANA CONFERENCE PHILADELPHIA, JULY 7-9, 2023





# ఫిలడెల్ఫియాలో తానా 23వ మహాసభలకు భారీ ఏర్పాట్లు






A PROJECT BY
Dé BLUE OAK CONSTRUCTIONS
IP MANGATRAM DEVELOPERS
thetrilight.com
THE TRILIGHT
LUXURY HOMES | KOKAPET | HYDERABAD
ARTIST'S IMPRESSION
BEYOND EXPERIENCE
Rising majestically above the city skyline, The Trilight offers a level of opulence and refinement that is unmatched.
With breathtaking views and unparalleled amenities, these majestic towers define luxury living at its finest.
FOR THE FIRST TIME EVER, 3 CLUBHOUSES AT DIFFERENT LEVELS
THE WHITE GLOVES
GROUND - 6TH FLOOR
51,200 Sq. ft. - Indoor & Outdoor Area
UP & ABOVE
14TH - 16TH FLOOR
14,040 Sq. ft. - Indoor & Outdoor Area
THOUSANDS OF STARS
47TH - 48TH FLOOR
34,389 Sq. ft. - Indoor & Outdoor Area
tadglobal.in
THE HIGH POINTS OF THE TRILIGHT
Two Swimming Pools
Temp. controlled indoor pool & Infinity pool at Level 47.
Atrium of Life
A central courtyard with a waterbody and access to the basements.
Double-Height Lobbies
Stylishly designed 22 ft. high lobbies and extra amenities at the ground level.
Smart Niche Lockers
Smart niche lockers with digital lock boxes at the entrance of select units.
Rooftop Tennis Court
Take your game to new heights on our rooftop tennis courts.
Vehicle-Free Podium Level
Expertly planned traffic flow ensuring a vehicle-free podium level.
Single Loaded Corridors
Apartments strategically placed side by side on one side of the corridor ensuring utmost privacy.
Parking Bays with Instrumental Music
24/7 piped music in all basements making for a seamless approach to your abode.
2,888 Sq. ft. TO 5,777 Sq. ft.
Apartment Sizes
360° View From Central Courtyard
78% Open Area
10,111 Sq. ft. 11,333 Sq. ft. FROM 38th - 56th FLOOR
Limited Edition Homes
Floor to Ceiling Windows*
TATA PROJECTS
P.M.C
*starting from -one feet above the finished floor level up to the beam bottom
Experience Center : Plot 1, Golden Mile, Kokapet, Hyderabad - 500 075, Telangana
Corporate Office : 1st Floor, K.V. Towers, Jubilee Enclave, Hitech City, Hyderabad - 500 081, Telangana
info@thetrilight.com
+91 63 09 03 03 03
Follow us on: /thetrilight
CREDAI MEMBER
TS RERA
RERA NO: P02400005390

30 YEARS OF
1993 – 2023

New Launch

SATTVA LAKERIDGE
Neopolis, Kokapet

RERA Number: P02400006230, P02400006231

SATTVA
TRUST, IT'S WHAT WE BUILD.



# AHEAD
## THE ADDRESS OF A LANDMARK INVESTMENT

NEOPOLIS - THE FUTURE.

SATTVA LAKERIDGE - THE GRAND ENTRANCE.

Neopolis is truly an icon of modern urban landscaping – an address reserved for those who don't just knock on the future, but claim it.

- 10 Mins from Financial District
- 15 Mins from HITEC City

AHEAD IN SO MANY ASPECTS, YOU'LL DISCOVER ONE, EVERY DAY.

G+37 FLOORS I 3,4 & 5 BHK I 2100 - 5500 SFT I 6 ASTOUNDING TOWERS

One Astounding Expression: Wow!

THE 'FERN' TOWER. FOR THOSE WHO STAND TALL.

CENTRALISED AIR CONDITIONING
DOUBLE GLAZING GLASS
FLOOR-TO-CEILING WINDOWS
A HIGHER CEILING

Few of the many spectacular amenities

Party Lawn | Mini Theatre | Temperature Controlled Pool | Pet Park

PRIVATE ELEVATOR
TWO APARTMENTS PER FLOOR
MORE CARPET AREA
EXPLICITLY NEXT LEVEL

ACT AHEAD +91-81972 68811 sales.hyd@sattvagroup.in

Come Ahead

Sattva LakeRidge is brought to you by Sattva group, with 3 decades of unparalleled expertise in crafting cutting-edge Commercial and Residential buildings, across 6 Indian cities.

Corporate Office: Sattva Group, Salarpuria Windsor, No.3, Ulsoor Road, Bengaluru - 560 042 Karnataka, India I E-mail: sales.hyd@sattvagroup.in I Toll Free Number 1800 121 33 44 I www.sattvagroup.in

This is not an offer, an invitation to offer and/or commitment of any nature. This contains artistic impressions and stock images for illustrative purpose and no warranty is expressly or impliedly given that the completed development will comply in any degree with such artist's impression as depicted. All specifications of the flat will be as per the final agreement between the parties. Recipients are advised to use their discretion in relying on the information/amenities described/shown therein.

CREDAI HYDERABAD

A Crisil 'A' STABLE RATED COMPANY
Founding Member IGBC

An ICRA 'A' STABLE RATED COMPANY
ISO 9001, 14001 & 18001 CERTIFIED

Bengaluru I Hyderabad I Mumbai I Pune I Kolkata I Chennai I Goa I Coimbatore

tempestadvertising.com

# మోదీ అమెరికా, ఈజిప్ట్ టూర్ విజయవంతం




భారత ప్రధాని నరేంద్రమోదీ అమెరికా, ఈజిప్ట్ పర్యటన విజయవంతంగా ముగిసింది. జూన్ 20న అమెరికా వెళ్లిన ఆయనకు ప్రతిచోటా ఘన స్వాగతం లభించింది. ఈ పర్యటనల్లో భాగంగా మోదీ అనేక కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను కలిసి భారత్– అమెరికా మధ్య స్నేహాన్ని మరింత పెంపొందించేలా కృషి చేశారు. ప్రపంచంలోనే గొప్ప పాపులర్ నేతగా విశ్వవిఖ్యాతిని సాధించిన ప్రధాని మోదీని చూడడానికి అమెరికాలో ప్రజలు, ప్రవాసభారతీయులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. వాషింగ్టన్‌లో ఉన్న శ్వేతసౌధం (వైట్‌హౌస్)లో అడుగిడి, ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ ఆహ్వానం, అధ్యక్షుడు జోడెన్ దంపతుల స్వాగతసత్కారాల అనంతరం మోడీ ప్రజలనుద్దేశించి చేసిన ప్రసంగానికి..ఆయన వాగ్దాటికి అక్కడి నేతలు, ప్రజలు మంత్రముగ్ధులయ్యారు. 'సముద్రాల్లోని లోతుల్లోంచి ఆకాశమంత ఎత్తయిన బంధం దిశగా భారత్–అమెరికాలు భుజంభుజం కలిపి నడవబోతున్నాయని' మోడీ అన్నప్పుడు అక్కడివారంతా కరతాళధ్వనులు మార్మోగించారు. భారతీయుల ప్రతిభ అపారమని, అమెరికాలోని ప్రతిరంగంలోనూ భారతీయు ముద్ర ఉందని అన్నారు. త్వరలోనే భారత్ మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారబో తోందని మోడీ స్పష్టం చేశారు. ఆయన ప్రసంగిస్తుంటే అనేకసార్లు చప్పట్లు మార్మోగాయి. 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్' వంటి మోడీ నినాదాలు ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించాయి. మోడీ తన పర్యటనలో కేవలం ప్రసంగాలే కాక, అనేకరంగాల్లో అత్యంత అవసరమైన అంశాలకు ప్రాముఖ్యత ఇచ్చారు. రక్షణ రంగం, అంతరిక్షరంగం, శుద్ధ ఇంధనం ఇలా పలు కీలక రంగాలపై అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో సుదీర్ఘంగా చర్చించి అనుకున్న లక్ష్యాలను సాధించుకు రావడం విశేషం.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితిలో ప్రధాని మోడీ పాల్గొని యోగాసనాలు వేయడం, ప్రపంచానికి భారతీయ యోగా ఒక వరమని



చెప్పడం ప్రపంచప్రజలను బాగా ఆకట్టుకుంది.

**ఒప్పందాలు**

ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా భారత్–అమెరికా మధ్య పలు కీలక ఒప్పందాలు కుదిరాయి. ఇరుదేశాల నడుమ కుదిరిన మారీటైమ్ ఒప్పందం ప్రకారం.. ఆసియా ప్రాంతంలో సంచరించే అమెరికా నావికాదళం నౌకలు ఒకవేళ మరమ్మతులకు గురైతే భారత్‌లోని షిప్‌యార్డుల్లో ఆగవచ్చు. మరమ్మతులు చేసుకోవచ్చు. సముద్రాలపై నిఘా కోసం ఆర్మ్‌డ్ ఎంక్యూ–9బీ సీ గార్డియన్ డ్రోన్లను అమెరికా నుంచి భారత్ కొనుగోలు చేయనుంది. దీనిపై ఒప్పందం కుదిరింది. అమెరికాకు చెందిన చిప్ తయారీ కంపెనీ 'మైక్రాన్' గుజరాత్‌లో సెమీ కండక్టర్ల తయారీ, పరీక్షల ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం 800 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. భారత్‌లోనే ఫైటర్‌జెట్ ఇంజన్లను తయారుచేసేందుకు సంబంధించిన చరిత్రాత్మక అవగాహన ఒప్పందం జనరల్ ఎలక్ట్రిక్(జీఈ) ఏరోస్పేస్, హిందుస్తాన్ ఏరోనాటిక్స్ (హాల్) మధ్య అమెరికాలో కుదిరింది. 'భారత వాయుసేనకు చెందిన అధునాతన తేలికపాటి యుద్ధవిమానం తేజస్‌లో శక్తివంత ఎఫ్414 ఇంజన్లను బిగిస్తారు. ఈ ఇంజన్లను భారత్‌లోనే తయారుచేస్తామని జీఈ ప్రకటించింది.

## ఈజిప్టు పర్యటన సక్సెస్



భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈజిప్టు పర్యటనకు వచ్చినప్పుడు ఆయనకు కైరో విమానాశ్రయంలో ఆ దేశ ప్రధాని ముస్తఫా ఘన స్వాగతం పలికి ఇరు దేశాల మధ్య ఉన్న బంధం బలపడుతోందన్న విషయాన్ని తెలియజేశారు. భారత్ ఈజిప్ట్ మధ్య ఉన్న సారూప్యం, సాన్నిహిత్యం గతంలో కూడా ఉన్నా మధ్యకాలంలో తగ్గిన సంబంధాలను ప్రధాన మోదీ తన పర్యటనతో మరోసారి పునరుద్ధరింపజేశారు.

ఉభయ దేశాలూ తమ ద్వైపాక్షిక బంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచుకోవడంతోపాటుఆ మేరకు 'చరిత్రాత్మక' ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈజిప్టులో ప్రాథమిక వసతుల కల్పనలో, ముఖ్యంగా సూయజ్ కాలువ అథారిటీలో భారత పెట్టుబడులు సహా ఆర్థిక సహకారం పెంపుపై ఇరుపక్షాలూ చర్చించాయి. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో ఒప్పందాలపై సంకాలు చేశాయి. వెరసి, ఆఫ్రికా, పశ్చిమాసియాలలో భాగమైన జన సంఖ్యాక అరబ్బు దేశం ఈ ప్రాంతంలో భారత్‌కు కీలక భాగస్వామి కానుంది. ప్రతిగా దాని అవసరాలు తీర్చేందుకు భారత్ ముందుకు రావడంతో ఈ పర్యటన ఫలాలు ఉభయ తారకంగా నిలచింది.

కాగా గతంలో ఈజిప్టులో భారత ప్రధాని ఆఖరుసారిగా పర్యటించింది 1997లో. ఆ తర్వాత ఈ పాతికేళ్ళలో ప్రపంచం చాలా మారింది. ప్రచ్ఛన్న యుద్ధం కాలం నుంచి భౌగోళిక రాజకీయాలు కీలకంగా మారిన రోజులకు వచ్చాం. ఈ సమయంలో ఢిల్లీ, కైరోల భాగస్వామ్యం ఉభయులకూ లాభదాయకం. ప్రపంచంలో అయిదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ భారత్, భారీస్థాయిలో అప్పుల్లో ఉన్న ఈజిప్టుకు ఎంతో అవసరమైన భాగస్వామి. మరోపక్క వాణిజ్యానికీ, భౌగోళికంగానూ కీలకమైన సూయజ్ కాలువను శాసించే ఈజిప్టుతో బంధం భారత్‌కూ ఇప్పుడు లాభదాయకమని చెప్పవచ్చు. ప్రధాని మోదీ, ఈజిప్టు అధ్యక్షుడి మధ్య అంతరంగిక ముఖాముఖి సంభాషణ, మోదీకి ఈజిప్టు అత్యున్నత పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ది నైల్' బహూకరణ, అంతర్జాతీయంగానూ మీద పడుతున్న మైనారిటీల ప్రతికూల ముద్రను చెరుపుకొనేలా 11వ శతాబ్దం నాటి చారిత్రక అల్ హకీం మసీదుకు మోదీ వెళ్ళడం, ప్రపంచపు ఏడు వింతల్లో ఒకటైన గాజా పిరమిడ్ల సందర్శన, ఈజిప్టు – పాలస్తీనాల్లో ఉంటూ మొదటి ప్రపంచ యుద్ధంలో పోరాడి కన్నుమూసిన భారతీయ సైనికుల స్మారకం వద్ద నివాళులు అర్పించడం... అలా ఈ పర్యటన రెండు దేశాలమధ్య బంధాన్ని పెంచేలా సాగింది.




RADHEY
CONSTRUCTIONS INDIA PVT. LTD.
Clouds Wood
CONSTRUCTIONS
discover
KOKAPET 2.0
velimela, kollur
Hyderabad's Fastest Growing Neighbourhood!
take the early investment advantage today!
RADHEY skye
Introducing
Hyderabad's
First Kid-tastic
Homes with
2 Lakh Sft Amenities
From the house of Radhey Constructions
2, 3 & 3.5 BHKs @Velimela, Kollur
10 Acres | 7 Towers
DS+23 Floors | 1419 Units
1325 - 2610 Sft
1,50,000 sft Stilt Amenities
50,000 sft Clubhouse
Starting from
Rs.75
Lakhs*
RAAGA
Premium Villas with
Private Backyard
From the house of Radhey Constructions
4BHK Private Backyard Villas
28 Acres
292 Villas
Size: 220-800 Sqyds
Built-up Area: 3,778-6,610 Sft
50,000 Sft Luxurious
Clubhouse
Starting from
Rs.4.84
Crores*
Designed by 3DM
100
FOR ENQUIRES
9100 399 935
9100 767 676
scan for
offical website

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:13 July: 2023 Issue: 2



Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44




## ఉత్తర అమెరికా తెలుగు సంఘం (NATS)

# అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

పెదనందిపాడు ఆర్ట్స్ & సైన్స్ కళాశాలలో 18-6-2023 న నాట్స్ అధ్యక్షులు శ్రీ నూతి బాపయ్య చౌదరి గారు నాట్స్ మరియు గ్లౌ ఫౌండేషన్ అధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ కాళహస్తి సత్యనారాయణ గారు, శ్రీ నూతి సుబ్బారావు గారు,శ్రీ నూతి బాపయ్య చౌదరి గారు మరియు శ్రీ నర్రా బాలకృష్ణ గారి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెదనందిపాడు మరియు పరిసర గ్రామాల నుంచి వందలాది మంది పాల్గొని తమకు కావలసిన కంటి పరీక్షలను చేయించుకొని ఉచితంగా మందులను పొందారు వీరిలో సుమారు 50% మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయడానికి తేదీలు కేటాయించినారు.



# అమెరికాలో తెలుగు బాషాభివృద్దే 'పాఠశాల' ప్రధాన లక్ష్యం : జయశేఖర్ తాళ్లూరి

న్యూయార్క్ నగరంలో జూన్ లో 'తానా' ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్స ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తానా మాజీ అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి పిల్లలకు, తల్లిదండ్రులకు నిర్వాహకులకు అభినందనలు తెలియజేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుభాషాభివృద్ధికై పాఠశాల ఉపాధ్యాయులు చేస్తున్న నిస్వార్ధ సేవను అభినందించారు. ముఖ్యంగా పాఠశాలలో పిల్లలను చేర్పించి తెలుగు బాషను భావి తరాలకు అందించడానికి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కృత్ఞతలు తెలియచేసారు. పాఠశాలలో ఉత్తీర్ణత పొందిన బాలలకు బహుమతులు , ప్రశంసా పత్రాలు అందజేశారు.దాదాపు 100 మంది పాల్గొన్న ఈ వార్షికోత్సవ కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసంగా సాగింది.







# ఫిలడెల్ఫియాలో ధీంతానా పోటీలు

పెన్సిల్వేనియా రాష్ట్రంలోని వెస్ట్ చెస్టర్ నగరంలో జూన్ 17వ తారీఖున నిర్వహించిన ధీం-తానా పోటీలకు స్థానికుల నుండి విశేష స్పందన వచ్చింది. మొట్టమొదటగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం అయిన పోటీలు క్లాసికల్ సింగింగ్, ఫిల్మీ సింగింగ్, క్లాసికల్ డాన్స్, ఫిల్మీ డాన్స్, మిస్ టీన్ తానా, మిస్ తానా, మిసెస్ తానా, బ్యూటీ పేజెంట్ మరియు చిలక గోరింకా పోటీలతో సాయంత్రం వరకు సాగాయి. ఈ ధీం-తానా పోటీలు సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ అండ్ అడల్ట్స్ క్యాటగిరిలలో జరగటం విశేషం. ఇందులో మొదటి, రెండొవ స్థానాలలో గెలిచినా విజేతలకు ఫిలడెల్ఫియాలో జులై 8,9 తేదీలలో జరగబోయే 23వ తానా మహాసభలలో ఫైనల్స్ లో పాల్గొంటారు అని నిర్వాహకులు తెలిపారు. యువత ప్రతిభకు పట్టం కట్టే ఈ పోటీలను మిడ్ అట్లాంటిక్ ప్రాంత ప్రతినిధి సునీల్ కోగంటి, ధీం-తానా కో చైర్ శ్రీలక్ష్మి కులకర్ణి, ధీం-తానా ఫిలడెల్ఫియా కోఆర్డినేటర్ కృష్ణ నందమూరి తదితరులు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధీం-తానా ఛైర్ మాలతి నాగభైరవ, కో ఛైర్ సోహిని అయినాలా కూడా విచ్చేసారు. అలాగే మహాసభలలో భాగంగా జూన్ 4వ తేదీన నిర్వహించిన చదరంగం పోటీ విజేతలకు ఈ కార్యక్రమంలో ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమం అనంతరం మహాసభల కమిటి సభ్యులను ఒక్కొక్కరిగా వచ్చి వారి టీంతో మహాసభల సావనీర్ కోసం ఫోటోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని న్యూయార్క్ లైఫ్ ఇన్సూరెన్స్ లక్ష్మి మోపర్తి గారికి, మొవర్స్ డాట్ కం విద్య గారపాటి గారికి, న్యూ జెర్సీ శైలస్ డాన్స్ అకాడమీ వారికీ, హౌస్ అఫ్ బిర్యానీస్ అండ్ కబాబ్స్, భూమి కాఫీ, టీవీ9, కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన శ్రీలక్ష్మి కులకర్ణి, అపర్ణ వాగ్వల, మాన్విత యాగంటి, బిందు జాస్తి, వ్యోం క్రొత్తపల్లి తదితరులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, మహాసభల సమన్వయకర్త రవి పొట్లూరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవి మందలపు, కార్యదర్శి సతీష్ తుమ్మల, డైరెక్టర్ వంశి కోట, జాయింట్ ట్రెజరర్ వెంకట్ సింగు, సునీల్ కోగంటి తో పాటు మరెందరో తానా కార్యవర్గం నాయకులు పాల్గున్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కొత్తపల్లి, రవి వీరవల్లి, ఫణి కంతేటి, విశ్వనాథ్ కోగంటి, రంజిత్ మామిడి, రవి తేజ ముత్తు, మోహన్ మళ్ల, రాజేశ్వరి కోడలి, భవాని క్రొత్తపల్లి, చలం పావులూరి, మనీషా మేక, రమ్య పావులూరి, సరోజ పావులూరి, గోపి వాగ్వాల, నాయుడమ్మ చౌదరి యలవర్తి, చంద్ర శేఖర్ రావు భాసుట్కార్, సంతోష్ కుమార్ రౌతు, ఉమాకాంత్ రఘుపతి, హరీష్ అన్నాబత్తిన, సనత్ వేమూరి, దశరధ రామయ్య తలపనేని, పార్ధ మాదాల, కోటిబాబు యాగంటి, కళ్యాణ్ ఆచంట, హేమంత్ యెర్నేని, మురళి పమిడిముక్కల, శ్రీనివాస్ చెరుకూరి, మూర్తి నూతనపాటి, రమణ రాకోతు, వెంకట్ చెమ్మా, అరుణ్ రుద్రా, తిరుపతి రావు బైరాపునేని, శ్రీకాంత్ గూడూరు, హరినాథ్ దొడ్డపనేని, సుబ్రహ్మణ్యం ఓసూరు, సాంబయ్య కోటపాటి, రామ ముద్దన, లక్ష్మి, రాజు గుండాల, కోట, శ్రావణి, వెంకట్రావు గూడూరు, కిషోర్ కుకలకుంట్ల, శ్రీ అట్లూరితో పాటు ఇంకెందరో మహాసభల కమిటి సభ్యులను, వాలంటీర్లను పూల గుచ్ఛలతో వేదికపై ఘనంగా సత్కరించారు.



# సింగపూర్ లో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి

తెలుగుదేశం ఫోరం సింగపూర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి 800 మందికి పైగా అన్నగారి అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లండన్‌లో ఘనంగా బోనాల జాతర




తెలంగాణ అసోసియేషన్ అఫ్ యునైటెడ్ కింగ్ డమ్ (టాక్) ఆధ్వర్యంలో స్వదేశంలో జరుపుకున్నట్లుగా సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, లండన్ వీధుల్లో తొట్టెల ఊరేగింపు, పోతురాజు ఆటలతో లండన్‌లో బోనాల జాతరను ఇటీవల ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు యుకే నలుమూలల నుంచి సుమారు 1200కి పైగా తెలుగు, ఇతర ప్రవాస భారతీయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హౌంస్లో నగర మేయర్ ఆఫల్ కియానీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రవాస తెలంగాణ విద్యార్థి అక్షయ్ మల్చేలం, వారి వంశ వృత్తిని మర్చిపోకుండా పోతురాజు వేషధారణలో అందరినీ అలరించారు. ప్రముఖ నృత్య కళాకారిణి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత, రాగసుధా వింజమూరి చేసిన మహాశక్తి నృత్యం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విదేశాల్లో ఉన్నపటికీ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలని ప్రపంచానికి చాటి చెప్తున్న తీరు చాలా గొప్పగా ఉందని హౌంస్లో నగర మేయర్ ఆఫల్ కియానీ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల వేడుకల్ని ఎంతో ఘనంగా నిర్వహించడమే కాకుండా,ముఖ్యంగా లండన్ వీధుల్లో నిర్వహించిన తొట్టెల ఊరేగింపు లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతిని ప్రతి ఒక్కరికి తెలిసేలా టాక్ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు ఎందరికో ఆదర్శంగా ఉన్నాయన్నారు. అనంతరం బోనం చేసి వేడుకల్లో పాల్గొన్న మహిళలందరిని ప్రత్యేకంగా సత్కరించి బహుమతులు అందజేశారు.

# ఫిలడెల్ఫియాలో తానా 23వ మహాసభలకు భారీ ఏర్పాట్లు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభలను ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో వైభవంగా నిర్వహించనున్నది. జూలై 7,8,9 తేదీల్లో జరిగే ఈ మహాసభల్లో పాల్గొనేందుకు, రాజకీయ, సినీరంగ ప్రముఖులతోపాటు సాహితీవేత్తలు, మ్యూజిక్ డైరెక్టర్లు హాజరవుతున్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిధిగా నందమూరి బాలకృష్ణ హాజరవుతున్నారు. సంగీత రారాజు మ్యూజిక్ మేస్ట్రో ఇళయరాజా ఈ మహాసభల్లో సంగీత కచేరి చేయనున్నారు. ప్రముఖ నేపథ్యగాయని చిత్ర తన గానంతో అందరినీ పరవశులను చేయనున్నారు. మాజీ వైస్ ప్రెసిడెంట్ ముప్పవరపు వెంకయ్య నాయుడుతోపాటు సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డా. నూతలపాటి వెంకటరమణ, దర్శకుడు కె. రాఘవేంద్రరావు, దాజి డా. కమలేష్ పటేల్, నటకిరీటీ రాజేంద్రప్రసాద్, మురళీ మోహన్, తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి కె. తారకరామారావు, రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్, నటుడు నిఖిల్ సిద్ధార్థ, హీరోయిన్ శ్రీలీల, విశ్వక్ సేన్ తదితరులు ఈ మహాసభలకు వస్తున్నారు. ఈ మహాసభలను పురస్కరించుకుని ఎన్నో కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. థీమ్ తానా, తానా కళ్యాణమస్తు పేరుతో వివాహ వేదికను కూడా తానా ఏర్పాటు చేసింది. కాన్ఫరెన్స్ సందర్భంగా అమెరికాలోని వివిధ నగరాల్లో ఆటల పోటీలను కూడా నిర్వహిస్తున్నారు. తానా ప్రీమియర్ లీగ్ పేరుతో క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. కథాకేళీ పేరుతో కథలు చెప్పే పోటీలు నిర్వహిస్తున్నారు. తానా స్టార్ట్ అప్ కార్యక్రమాన్ని, ఫ్యాషన్ షో, షార్ట్ ఫిలింస్ వంటి కార్యక్రమాలను, ప్రముఖ కవులతో సాహిత్య కార్యక్రమాలను, బిజినెస్ రంగ ప్రముఖులతో సెమినార్‌లు, శ్రీనివాస కళ్యాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా కూడా మహాసభల సందర్భంగా ఏర్పాటు చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు.




| NAME | CONTACT | PHONE | DATE | TIME | ROOM NO |
|---|---|---|---|---|---|
| BAPATLA ALUMNI | PRASAD KUNISETTY | (732) 221-3642 | 8-JUL-2023 | 10AM-12PM | 106-A |
| AATIE | PRASAD KUNISETTY | (732) 221-3642 | 9-JUL-2023 | 10AM-12PM | 106-A |
| KRISHNA NRI ORG ALUMNI | RAM TATINENI | (214) 551-2437 | 9-JUL-2023 | 10AM-12PM | 103-B |
| KSRMCE ALUMNI | CHANDRA MALAVATHU | (303) 337-0800 | 8-JUL-2023 | 3PM-4PM | 106-A |
| NBKR COLLEGE | CHANDRA MALAVATHU | (303) 337-0800 | 8-JUL-2023 | 4PM-5PM | 107-A |
| RAYALASEEMA MEET | CHANDRA MALAVATHU | (303) 337-0800 | 9-JUL-2023 | 1:30PM - 3:30PM | 201-AB |
| KLC ENGINEERING MEET | SRINIVAS LAVU | (770) 329-5642 | 8-JUL-2023 | 2PM-3PM | 107-B |
| USA KYSS ALUMNI | SATISH MEKA | (425) 770-6179 | 9-JUL-2023 | 2PM-4PM | 102-B |
| KADAPA ALUMNI | MAHESH | (402) 999-0801 | 9-JUL-2023 | 11AM-12PM | 102-B |
| BITS PILANI ALUMNI MEET | SIVA | (484) 515-6305 | 8-JUL-2023 | 2:30PM-3:30PM | 106-B |
| PRAKASAM MEET | HARISH | (484) 885-8915 | 9-JUL-2023 | 2PM-3PM | 106-B |
| GODAVARI NRI MEET | SUBBA YATRA | (717) 418-8324 | 9-JUL-2023 | 12PM-4PM | 103-B |
| GEETAM FRIENDS MEET | RK PAMIDIMUKKALA | (484) 202-0049 | 8-JUL-2023 | 11AM-12PM | 106-B |
| CHITTOOR NRI MEET | SUNIL PANTRA | (248) 469-2349 | 9-JUL-2023 | 3PM-4PM | 107-B |
| GUNTUR NRI MEET | SRIRAM ALOKAM | (732) 397-0742 | 9-JUL-2023 | 11AM-12PM | 107-B |
| VIZAG ALUMNI | SATISH MEKA | (425) 770-6179 | 9-JUL-2023 | 10AM-2PM | 204-B |
| BELLARY (VEC) ALUMNI | JOHNNY NIMMALAPUDI | (302) 897-9276 | 9-JUL-2023 | 2PM-3PM | 204-B |

**తానా అలూమ్ని కార్యక్రమం**


ఉత్తర అమెరికా తెలుగుసంఘం (తానా) 23వ మహాసభలను ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జూలై 7,8,9 తేదీల్లో వైభవంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలను మహాసభల్లో ఏర్పాటు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని కళాశాలల్లో చదువుకొని అమెరికాలో స్థిరపడిన పూర్వ విద్యార్థుల కోసం వివిధ కళాశాలల ఆలూమ్ని సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. తెలుగు జిల్లాల ఎన్నారై మీట్స్ కూడా నిర్వహిస్తున్నారు. వివిధ కళాశాలల అలూమ్ని, జిల్లా ఎన్నారైల సమావేశాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బాపట్ల అలూమ్ని, ఆటీ, కృష్ణ ఎన్నారై ఆర్గ్, కెఎస్ఆర్ఎంసిఇ, ఎన్‌బికెఆర్ కాలేజీ, రాయలసీమ మీట్, కెఎల్‌సి ఇంజనీరింగ్ మీట్, యుఎస్ఎ కెవైఎస్ఎస్ అలూమ్ని, కడప అలూమ్ని, బిట్స్ పిలానీ అలూమ్ని, ప్రకాశం మీట్, గోదావరి ఎన్నారై మీట్, గీతం ఫ్రెండ్స్ మీట్, చిత్తూరు ఎన్నారై మీట్, గుంటూరు ఎన్నారై మీట్, వైజాగ్ అలూమ్ని మీట్, బళ్ళారి విఇసి అలూమ్ని సమావేశాలు ఈ వేదికపై జరగనున్నాయి.

## ప్రముఖులకు తానా అవార్డులు...



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభలను ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జూలై 7,8,9 తేదీల్లో వైభవంగా నిర్వహిస్తోంది. ఈ మహాసభల సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు తానా అవార్డులను బహుకరించనున్నది. తానా ఎన్టీఆర్ కల్చరల్ అవార్డును తెలుగు సినీనటుడు, నంది పురస్కార గ్రహీత, నిర్మాత, పారిశ్రామికవేత్త, మాజీ లోక్ సభ సభ్యులు మాగంటి మురళీమోహన్ గారికి అందిస్తున్నారు. మురళీమోహన్ గారు తెలుగు చలన చిత్ర పరిశ్రమలో 50 వసంతాలు పూర్తి చేసుకుని కళారంగానికి చేసిన కృషికి గుర్తింపుగా తానా ఆయనకు ఈ అవార్డును బహుకరిస్తోంది. తానా జీవిత సాఫల్య పురస్కారమును కోవిడ్ మహమ్మారి నుండి మానవాళిని కాపాడిన కోవాగ్జిన్ టీకా సృష్టికర్త, భారత దేశ మొట్టమొదటి తిమెరోసాల్ -ఫ్రీ హెపటైటిస్ బి వాక్సిన్ ఉత్పత్తిదారు అయినటువంటి భారత్ బయోటెక్ వ్యవస్థాపకులు పద్మభూషణ్ డా. కృష్ణ ఎల్ల, శ్రీమతి సుచిత్ర ఎల్ల దంపతులకు ఇస్తున్నట్లు తానా ప్రకటించింది. తానా ఫౌండేషన్ అవార్డును అమెరికాలో స్థానిక తెలుగువారికి దాతృత్వ సేవ అందిస్తునందుకుగాను, శ్రీ రంగనాథ బాబు గొర్రెపాటి గారికి అందజేయనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఘంటసాలకు చెందిన రంగనాథ బాబు గారు అమెరికాకు వలస వచ్చిన తొలి తరం ప్రవాస తెలుగు వారిలో ఒకరు. అలాగే, తెలుగు భాషకు విశేష సేవలందించిన వారికి ఇచ్చే గిడుగు రామమూర్తి అవార్డును, ఈసారి మనసు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మన్నం వెంకట రాయుడు గారికి తానా బహుకరిస్తోంది.









**తానా మహాసభల వేదికపై చంద్రబోస్**

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభలను ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జూలై 7,8,9 తేదీల్లో అంగరంగ వైభవంగా జరిగే మహాసభల్లో పాల్గొనేందుకు ఇప్పటికే వివిధ రంగాల ప్రముఖులను ఆహ్వానించారు. తెలుగు సినీరంగంలో పాటల రచయితగా ఉన్న చంద్రబోస్ కూడా తానా మహాసభలకు వస్తున్నారు.

తెలుగు పాటను విశ్వ వేదిక మీద నిలబెట్టి భారతదేశం తరపున ఆస్కార్ పురస్కారం అందుకున్న తొలి గేయ రచయితగా చంద్రబోస్ చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని 'నాటు నాటు' పాట కు ఉత్తమ ఒరిజనల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ అవార్డు వచ్చింది. ఈ పాటను రాసిన చంద్రబోస్‌ను అమెరికాలోని ప్రవాసాంధ్రులు ఎంతోమంది అభినందించారు. అలాంటి చంద్రబోస్ తో నేరుగా మాట్లాడే అవకాశాన్ని తానా మహాసభలు కల్పిస్తోంది.

**తానా మహాసభలకు వస్తున్న మురళీ మోహన్**

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభ ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జూలై 7,8,9 తేదీల్లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తోంది. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో 50 వసంతాలు పూర్తి చేసుకున్న కళామ్మతల్లి ముద్దు బిడ్డ, సినీనటుడు, నంది పురస్కార గ్రహీత, నిర్మాత, మాజీ లోక్ సభ సభ్యులు, జయభేరీ గ్రూపు అధిపతి మాగంటి మురళీమోహన్ తానా 23వ మహాసభలకు వస్తున్నారు.



**తానా మహాసభలకు నటకిరీటి డా. రాజేంద్రప్రసాద్**

ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే తానా మహాసభల్లో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు, నంది అవార్డు గ్రహీత, నటకిరీటి డా. గద్దె రాజేంద్ర ప్రసాద్ హాజరవుతున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఉత్తమ నటులుగా పేరు పొందిన రాజేంద్రప్రసాద్ నటుడిగానే కాకుండా, నిర్మాతగా, సంగీత దర్శకుడిగా కూడా వ్యవహరించారు. తన మాటలతో, హావభావాలతో ఆకట్టుకునే రాజేంద్రప్రసాద్ తానా మహాసభల్లో కూడా అందరినీ అలరించనున్నారు.

## తానా మహిళా కార్యక్రమాలు




యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః! (ఎక్కడ స్త్రీలు పూజింప బడతరో, అక్కడ దేవతలు కొలువై ఉంటారు), అందుకే స్త్రీ సర్వత్రా పూజ్యనీయురాలు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభలను ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జూలై 7,8,9 తేదీల్లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తోంది. ఈ మహాసభల్లో వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి తెలిపారు. ఈ మహాసభల్లో మహిళలకు పెద్ద పీఠ వేసి పలు కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. ఉమెన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జూలై 8న ఉమెన్ ఎంపవర్‌మెంట్ - మెడికల్ (నారీశక్తి) పేరుతో నిర్వహించే కార్యక్రమంలో పలురంగాలకు చెందిన మహిళా ప్రముఖులు పాల్గొని మాట్లాడనున్నారు. శిరీష బండ్ల (అంతరిక్ష వ్యోమగామి), శ్రీమతి సత్యవాణి (భారతీయం), శ్రీమతి నందమూరి వసుంధర, సింగర్ చిత్ర, సుమ కనకాల, శ్రీలీల, లయ గొర్తి, సింగర్ సునీత పాల్గొనే ఈ కార్యక్రమానికి టీవీ 5 మూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారు. జూలై 9న జరిగే కార్యక్రమంలో శైలజ అద్దూరు (అడ్వకేట్) చంద్రబోస్ (రచయిత), సత్యవాణి (భారతీయం), జనేతా రెడ్డి (అటార్నీ), కౌసల్య (సింగర్), బాలాజీ ప్రకాశరావు (సోషల్ ఎంట్రప్రెన్యూరర్, ఊమెన్ అక్టీవిస్ట్) పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి టీవీ 9 రజనీకాంత్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు.

## తానా మహాసభలకు అతిథుల రాక మొదలయింది







తెలంగాణా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సింగర్ చిత్ర, నటి శ్రీలీల, సింగర్ ఇంద్రావతి చౌహాన్, అనసూయ, దేవిశ్రీ ప్రసాద్,





**తానా మహాసభలకు ధ్యానగురువు దాజీ**

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభలను ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జూలై 7,8,9 తేదీల్లో వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రముఖ ధ్యాన గురువు, ప్రకృతి ప్రేమికుడు దాజీగా పిలిచే కమలేశ్ డి. పటేల్‌ను తానా మహాసభలకు రావాల్సిందిగా తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, కాన్ఫరెన్స్ కన్వీనర్ రవి పొట్లూరి ఆహ్వానించారు. ధ్యానం ద్వారా ఆరోగ్యం, ఏకాగ్రతను పెంపొందించుకోవచ్చని చెప్పే దాజీ హైదరాబాద్ కు సమీపంలో నందిగామ మండలంలో సుమారు 1,400 ఎకరాల్లో కన్హా శాంతి వనం పేరుతో ధ్యాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ సెంటర్ గా పేరుపొందిన ఈ ప్రాంతంలో ఒకేసారి లక్ష మంది కూర్చుని ఏకాంతంగా ధ్యానం చేసే అవకాశం ఉంది. ఇక్కడ 160 దేశాలకు చెందిన సుమారు ఐదువేల మంది అభ్యాసికులు ఉన్నారు. ధ్యాన గురువుగా ఆయన చేస్తున్న సేవలకు ఇప్పటికే అనేక అవార్డులు అందుకున్న ఆయన ఇటీవలనే భారత ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత అవార్డు పద్మభూషణ్ ను కూడా అందుకున్నారు. శ్రీరామచంద్రమిషన్, హార్ట్ ఫుల్ నెస్ ఇన్‌స్టిట్యూట్, హార్ట్ ఫుల్ నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ వంటి వాటిని కూడా ఆయన ఏర్పాటు చేశారు. ఆయన తానా మహాసభలకు రావడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# ఘనంగా ముగిసిన నాటా మహాసభలు




డల్లాస్‌లో ఉత్తర అమెరికా తెలుగు సమితి(నాటా) 2023 మహాసభలు వైభవంగా ముగిశాయి. డల్లాస్ నగరంలోని కే బేలీ కన్వెన్షన్ సెంటరులో జూన్ 30 నుంచి జూలై 2 వరకు వైభవంగా జరిగిన నాటా మహాసభలు జనసందోహంతో, విభిన్న కార్యక్రమాల నడుమ ముగిసింది. ముగింపు రోజైన ఆదివారం నాడు దాదాపు 15వేల పైచిలుకు అతిథులు మహాసభకు హాజరయ్యారు. దీంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. మూడురోజులకు కలిపి 25వేలకు పైగా అతిథులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారని నిర్వాకులు తెలిపారు. నాటా నాయకుల ఏర్పాట్లకు తగ్గట్టుగానే మొదటి రోజు బాంక్వెట్ డిన్నర్, రెండవరోజు తమన్ షో ఆహతులను ఆకట్టుకున్నాయి.అలాగే చివరి రోజైన జూలై 2వ తేదీన తెలుగు సినీ రాక్ స్టార్ సంగీత దర్శకులు దేవిశ్రీ ప్రసాద్ లైవ్ మ్యూజికల్ కాన్సర్ట్ తో నాటా కన్వెన్షన్ ముగిసింది. ఈ మహాసభల్లో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలు వేటికవే సాటి అనేలా సాగాయి.

నాటా జీవిత సాఫల్య పురస్కారాన్ని సంస్థ వ్యవస్థాపకుడు, ప్రముఖ వైద్యుడు డా.ప్రేమ్‌సాగర్ రెడ్డికి ప్రస్తుత అధ్యక్షుడు డా.కొర్సపాటి శ్రీధర్‌రెడ్డి నేతృత్వంలోని బృందం అందజేసి ఘనంగా సత్కరించింది. రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి దంపతులను కూడా ఈ సందర్భంగా సత్కరించారు. నవీన్ హాస్యనాటిక అందరినీ ఆకట్టుకుంది. తనకు, తన బృందానికి నాటా ద్వారా సేవ చేసే అవకాశాన్ని కల్పించి ఈ వేడుకలను విజయవంతం చేసిన వారికి అధ్యక్షుడు డా.కొర్సపాటి శ్రీధర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శ్రీధర్ రెడ్డి దంపతులను నాటా కార్యవర్గం సత్కరించింది.

**నాటా తెలుగు మహాసభల్లో సీఎం జగన్ సందేశం**




డల్లాస్‌లో జరుగుతున్న నాటా తెలుగు మహా సభలనుద్దేశించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వీడియో ద్వారా తన సందేశం ఇచ్చారు. ముఖ్యమంత్రి సందేశాన్ని నాటా సభల్లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. 2023 నాటా కన్వెన్షన్‌కు హాజరైన ప్రతి ఒక్కరికీ బెస్ట్ విషెస్ తెలియజేశారు. నాటా కార్యవర్గానికి ముఖ్యంగా శ్రీధర్, అనిల్, ప్రేమసాగర్‌తో పాటు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నాలుగేళ్ళ కిందట తాను డల్లాస్ వచ్చిన సందర్భం ఇప్పటికీ గుర్తుందన్నారు. మీరంతా నా మీద చూపించిన ప్రేమ, అభిమానం, ఆప్యాయత ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. 'వేరే దేశంలో ఉన్నా, ఇంత మంది తెలుగువారు. గొప్పదైన మన సంస్కృతి, సాంప్రదాయాల్ని కాపాడుకుంటూ చక్కటి ఐకమత్యాన్ని చాటటం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది. మిమ్మల్ని అందరినీ ఒకసారి తల్చుకుంటే.. అక్కడ పెద్ద, పెద్ద కంపెనీలలో సీఈఓలుగా ఐటీ నిపుణులుగా, నాసా వంటి సంస్థల్లో కూడా సైంటిస్టులుగానూ, అనేక విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లుగా, అమెరికా ప్రభుత్వంలో కూడా ఉద్యోగులుగా, బిజినెస్‌మెన్‌గా, మంచి డాక్టర్లుగా రాణిస్తున్న తీరుకు మిమ్మల్ని చూసి మేమంతా ఇక్కడ గర్వపడుతున్నామని చెప్పారు. మీలో అనేకమంది మూలాలు.. మన గ్రామాల్లోనే కాకుండా మన మట్టిలో ఉన్నాయి. మీలో అనేకమంది పేద, మధ్యతరగతి కుటుంబాల్లో నుంచి వచ్చినా.. అక్కడకి వెళ్లి ఇలా రాణించడానికి.. మీ కఠోరమైన కమిట్‌మెంట్, ఫోకస్ ఈ రెండూ మిమ్మల్ని ఆ గడ్డ మీద నిలబెట్టాయి. నిజంగా మిమ్మల్ని చూసినప్పుడు ఆ స్ఫూర్తి మాలో ప్రతి ఒక్కరికీ వస్తుంది. అలాం కమిట్‌మెంట్, ఫోకస్ మన రాష్ట్రంలోని మన పిల్లల్లో ఎంతగానో ఉండటం నేను నా కళ్లారా చూశాను. ఆకాశమే హద్దుగా.. ఆకాశాన్ని దాటి వెళ్లాలన్న కోరికతో ఉన్న వారు ఎదగాలంటే, అందుకు వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించాలన్న తపనతో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తేగలిగాం. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కూడా ఆయన తన సందేశంలో వివరించి ఈ పథకాల విజయవంతానికి ఎన్నారైలు సహకరించాలని పిలుపునిచ్చారు.

## నాటా మహాసభల్లో ఆకట్టుకున్న వివిధ కార్యక్రమాలు

నాటా మహాసభల్లో వివిధ కార్యక్రమాలను ప్రదర్శించారు. అరుణ సుబ్బారావు పేరడీ, శాస్త్రీయ, సినిమా నృత్య ప్రదర్శనలు, గాన ప్రదర్శనలు, పూర్వ విద్యార్థుల సంఘాల సమావేశాలతో అతిథులు బిజీబిజీగా గడిపారు.

నాటా 2023 మహాసభల కార్యక్రమాల్లో భాగంగా 8రాష్ట్రాల్లో నిర్వహించిన టీన్ నాటా పోటీల్లో గెలుపొందిన ఆయా రాష్ట్రాలకు చెందిన యువతులు డల్లాస్‌లో ఆదివారం నాడు మహాసభల వేదికపై జరిగిన ఫైనల్ పోటీల్లో పాల్గొని తమ బాణీని వినిపించారు. ఫైనల్ పోటీల్లో విజేతగా గద్దె నేహా నిలిచింది. ఆమెను సినీనటి తమన్నా సత్కరించారు. బిజినెస్ సమావేశాలు కూడా ఆకట్టుకున్నాయి. రౌతును బట్టి గుర్రం లాగా వ్యాపారాన్ని స్థాపించేవారి వలన గాక దాన్ని నడిపేవారి వలనే లాభాలు గానీ వ్యాపారాభివృద్ధి గాని సాధ్యపడుతుందని నాటా సభల మూడో రోజు కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఆర్థిక రంగ సెమినార్ లో వక్తలు పేర్కొన్నారు. విక్రం జంగా, అనిల్ గ్రంధి తదితరులు ప్రసంగించారు. నాటా 2023 సభల మూడోరోజు కార్యక్రమాలు తిరుమల శ్రీనివాసుని కళ్యాణంతో ప్రారంభమయ్యాయి. ప్రవాస భక్తులు, నాటా కార్యవర్గ సభ్యులు, పలువురు ప్రముఖులు, తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ నేతలు ఈ ఉత్సవంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. తితిదే ఛైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, భూమన కరుణాకరరెడ్డిలు, ఎపిఎన్ఆర్‌టీ ఛైర్మన్ వెంకట్, తితిదే ఆగమ పండితులు, తితిదే సిబ్బంది పాల్గొన్నారు.

నాటా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో అష్టావధానం ఏర్పాటు చేశారు. శతావధాన శ్యమంతకమణి ఆకెళ్ళ బాలభాను అష్టావధానిగా రక్తి కట్టించారు. పుదూర్ జగదీశ్వరన్ సంచాలకుడిగా వ్యవహరించారు. డా.నరాల రామారెడ్డి అధ్యక్షత వహించారు. డా.యు.నరసింహారెడ్డి, అనంత్ మల్లవరపు తదితరులు సాహిత్య వేదికను సమన్వయ పరిచారు. పృచ్ఛకులుగా కూడా మహిళలే ఉండటం ఈ అవధాన కార్యక్రమ ప్రత్యేకతని నిర్వాహకులు తెలిపారు.

ఇలా ఎన్నో కార్యక్రమాలతో నాటా మహాసభలు వైభవంగా ముగిశాయి...









North American Telugu Association
2023
NATA
NATA CONVENTION DALLAS, TX
JUNE 30 - JULY 2, 2023


NATA CONVENTION DALLAS
WORLD CULTURE FESTIVAL



















## బ్రిస్బేన్‌లో బోనాల వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

ఆస్ట్రేలియా బ్రిస్బేన్‌లోని గాయత్రి మందిర్‌లో భారత జాగృతి ఆధ్వర్యంలో బోనాల వేడుకలను నిర్వహించనున్నారు. ఈ బోనాల పండుగకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిస్బేన్‌లోని ప్రవాసీలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత జాగృతి ఆధ్వర్యంలో జరగనున్న కార్యక్రమం జులై 15న ఉదయం 10 గంటలకు బ్రిస్బేన్ గాయత్రి మందిర్‌లో ప్రారంభం కానున్నాయి. కార్యక్రమానికి తెలంగాణ అసోసియేషన్, క్వీన్స్ ల్యాండ్ తెలుగు అసోసియేషన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ గోల్డ్ కోస్ట్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా మద్దతు తెలిపాయి. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్, భారత జాగృతి ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ ఆచారి, యువజన విభాగం అధ్యక్షుడు కోరబోయిన విజయ్, సాంస్కృతిక విభాగం కన్వీనర్ కోదారి శ్రీను, లీగల్ సెల్ కన్వీనర్ తిరుపతి వర్మ, రాష్ట్ర కార్యదర్శి విక్రాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఖతార్‌లో ఉత్సాహంగా క్రికెట్ లీగ్

ఖతార్‌లో జరిగిన క్రికెట్ లీగ్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. క్రిక్-ఖతార్ ఆధ్వర్యంలో 48జట్ల మధ్య జరిగిన క్రికెట్ లీగ్ డివిజన్-ఏలో కోస్టల్ కింగ్స్ జట్టు క్యాలంకన్స్ జట్టును, మార్కియా-ఎలెవెన్ జట్టు బ్రదర్స్ జట్టును, డివిజన్-బీలో అయ్జా ఖాన్ జట్టు బరాకా-ఎలెవెన్ జట్టును, కమరూన్ స్పోర్ట్స్ జట్టు ఎస్.ఎల్.లయన్స్ జట్టును ఓడించి విజేతలుగా నిలిచారు. క్రిక్-ఖతార్ అధ్యక్షుడు సయ్యద్ రఫీ, ఐసీసీ సలహా సంఘం మాజీ చైర్మన్ కె.ఎస్.ప్రసాద్, ఐసీసీ మాజీ కార్యదర్శి కృష్ణకుమార్, మలిరెడ్డి సత్య, శంకరగౌడ్, వెంకప్ప భాగవతుల, హరీష్ రెడ్డి, మధు,భాస్కర్ చౌబే,శ్రీధర్ అబ్బగోని, లుత్ఫీ ఖాన్, వంశీ, మొహిందర్ జలంధరి, వందన రాజ్, అశోక్ రాజ్, సారా అలీ ఖాన్, బాసిత్, భరత్, మొహమ్మద్ ఇర్ఫాన్, తన్వీర్, ముక్రం, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## మిస్ అండ్ మిస్టర్ గ్రాండ్ సీ వరల్డ్ పోటీల్లో మహతి కౌమారి






మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన మిస్ అండ్ మిస్టర్ గ్రాండ్ సీ వరల్డ్ 2023 అందాల పోటీల్లో హైదరాబాద్‌కు చెందిన మహతి కౌమారి 2వ స్థానం దక్కించుకుంది. ఈ మేరకు జూన్ 4 నుండి 10 వరకు జరిగిన అందాల పోటీల్లో ఆమె భారతదేశం తరఫున పోటీల్లో పాల్గొంది. మలేషియా దక్షిణాఫ్రికా సహా 15 దేశాల నుండి సుమారు 45 మంది మహిళలు ఈ అందాల పోటీల్లో పోటీ రాగా మహతి కౌమారి 2వ రన్నరప్‌గా గెలుపొందారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహతి కౌమారి మాట్లాడుతూ తెలంగాణ బిడ్డగా తనకు ఈ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

## తానా కావ్య పోటీల విజేత బులుసు




ప్రముఖ సినీ రచయిత, పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి స్మారకార్థం ఉత్తర అమెరికా తెలుగు సంఘం సాహిత్య విభాగం "తానా ప్రపంచ సాహిత్యవేదిక" అంతర్జాతీయస్థాయిలో పద్య కావ్యాలు / గేయకావ్యాల పోటీలు నిర్వహించింది. ఈ పోటీలకు దేశ విదేశాలనుంచి 91 మంది రచయితలు పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ .. "ఈ పోటీల్లో కేవలం 11 ఏళ్ల వయ-సులో కుమారి అయ్యాల సోమయాజుల లక్ష్మీ అహల పాల్గొని తలపండిన పండితులు, విశేష అనుభవం ఉన్న రచయితలతో పోటీ పడడం ఆశ్చర్యం, ఆనందదాయకం. ఈ పోటీలకు వచ్చిన కావ్యాలను ముగ్గురు సాహితీ ప్రముఖులు డా. పర్వతనేని సుబ్బారావు, డా. అద్దంకి శ్రీనివాస్, తోపెల్ల బాలసుబ్రహ్మణ్యం న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి, అన్నింటినీ నిశితంగా పరిశీలించారు. అనంతరం బులుసు వెంకటేశ్వర్లు (విశాఖపట్నం) రచించిన "జీవనవాహిని" అత్యుత్తమ స్థానంలో నిలిచిన పద్యకావ్యంగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు" అని ప్రసాద్ తోటకూర ఓ ప్రకటనలో వెల్లడించారు. తానా ప్రకటించినట్టుగానే ఈ పోటీల్లో విజేతగా నిలిచిన బులుసు వెంకటేశ్వర్లుకు రూ.లక్ష నగదు పురస్కారాన్ని త్వరలోనే అందజేయనున్నట్టు డా. ప్రసాద్ తోటకూర తెలిపారు. ఈ పోటీల్లో రచయితలు రాసిన 91 కావ్యాలలో 50 కావ్యాలను తానా ప్రచురిస్తున్న ఈ-బుక్‌లో ప్రచురణకు ఎంపిక చేసినట్టు చెప్పారు. అనంతరం తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి మాట్లాడుతూ.. సిరివెన్నెల గారి సంస్మరణలో నిర్వహించిన ఈ ప్రత్యేక కావ్యపోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న 91 మంది రచయితలకు, తానా ఈ-బుక్‌లో స్థానం పొందిన రచయితలకు, లక్ష బహుమతి గెల్చుకున్న రచయిత బులుసు వెంకటేశ్వర్లును అభినందించారు. ఎంతో సహనంతో అన్నింటినీ పరిశీలించి ఫలితాలు ప్రకటించిన న్యాయనిర్ణేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## వేగంగా... భారతీయుడు షూటింగ్

కమల్ హాసన్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారతీయుడు 2తో బిజీగా ఉన్నాడు. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. హిట్ మూవీ సీక్వెల్‌గా భారతీయుడు 2 వస్తున్నందున అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమాలో రకుల్ ప్రీత్ సింగ్, కాజల్ అగర్వాల్ కథానాయికలుగా నటిస్తుండగా, సిద్ధార్థ్, ప్రియా భవాని శంకర్, సిద్ధార్థ్, బాబీ సింహా, గురు సోమసుందరం ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఇక ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. కాగా, సినిమా విడుదల కోసం సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న తరుణంలో, ప్రొడ్యూసర్ ఉదయనిధి స్టాలిన్ మీడియాతో మాట్లాడుతూ ఇండియన్ 3 ఉంటుందని చెప్పారు. ఇది సినీ ప్రేమికులందరినీ పిచ్చెక్కిస్తోంది. ఇండియన్ 2 షూటింగ్ పూర్తి కావడానికి మరో 20 రోజుల సమయం ఉంది. ఈ చిత్రం లైకా ప్రొడక్షన్స్‌పై బ్యాంక్రోల్ చేయబడింది మరియు చిత్రాన్ని ఏప్రిల్ 2024 లో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు.

## 'కెప్టెన్ మిల్లర్'...ధనుష్ ది వన్ మ్యాన్ ఆర్మీ



ధనుష్ ప్రధాన పాత్రలో అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో తెరకెక్కిన పీరియాడికల్ యాక్షన్ డ్రామా "కెప్టెన్ మిల్లర్". బడ్జెట్ పరంగా ధనుష్ కెరీర్‌లో ఇప్పటి వరకు ఇదే భారీ చిత్రం. ధనుష్ టైటిల్ రోల్ పోషిస్తున్నాడు. ఇక సత్యజ్యోతి ఫిలింస్ నిర్మిస్తున్న ఈ మూవీ నుండి కొంతకాలంగా ఎలాంటి అప్‌డేట్‌లు లేకపోవడంతో ధనుష్ అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కాగా, ధనుష్ అభిమానులందరికీ గుడ్ న్యూస్ చెబుతూ ఒక అప్డేట్ ని ప్రకటించారు మూవీ మేకర్స్.ఈ మూవీ నుంచి ధనుష్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ మూవీ 1930 -1940ల నాటి నేపథ్యంలో సాగుతుంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ధనుష్ గన్‌తో రగ్గడ్ లుక్‌లో కనిపించాడు. బ్యాక్‌డ్రాప్‌లో అతని చుట్టూ పోలీసుల మృతదేహాలు.. దూరంగా వాహనాలతో యుద్ధం లాంటి దృశ్యం కనిపిస్తోంది. రెస్పెక్ట్ ఈజ్ ఫ్రీడమ్ అంటూ ధనుష్ ఈ పోస్టర్‌ను షేర్ చేశాడు. జూలైలో టీజర్‌ను విడుదల చేయనున్నట్టు సమాచారం. ఈ మూవీలో శివ రాజ్‌కుమార్, సందీప్ కిషన్, ప్రియాంక మోహన్, నివేదిత సతీష్, ఫేమ్ ఎడ్వర్డ్ సోనెన్‌బ్లిక్ కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ మూవీకి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.



## సలార్....త్వరలో మీ ముందుకు

పాన్‌హీరోగా పేరు పొందిన ప్రభాస్ నటించిన మరో భారీ ప్రాజెక్ట్ ప్రభాస్ సలార్. ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో రెబల్ స్టార్ ప్రభాస్ చేస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు తారాస్థాయి-ంలో ఉన్నాయి. కె.జి.ఎఫ్ 1 2 సినిమాలతో దర్శకుడిగా తన స్టామినా ఏంటో చూపించిన ప్రశాంత్ నీల్ ప్రభాస్ సలార్ ని కూడా నెక్స్ట్ లెవెల్ లో తెరకెక్కిస్తున్నారని తెలుస్తుంది.కెజిఎఫ్ గోల్డ్ మైనింగ్ కాన్సెప్ట్ తో రూపొందించిన ప్రశాంత్ నీల్ సలార్ కోల్ మైన్ బ్యాక్ డ్రాప్ కథతో తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తుంది. ముఖ్యంగా సినిమాలో ప్రభాస్ లుక్స్ ఫ్యాన్స్ కి పూనకాలు తెప్పించేలా ఉన్నాయి. కెజిఎఫ్ రాక ముందు వరకు కన్నడలో సినిమాలు చేసుకుంటూ వచ్చిన ప్రశాంత్ నీల్ కె.జి.ఎఫ్ తో ఒక్కసారిగా పాన్ ఇండియా క్రేజ్ తెచ్చుకున్నాడు. కెజిఎఫ్ 1 సూపర్ హిట్ కాగా చాప్టర్ 2ని ఆ రేంజ్ కి ఏమాత్రం తగ్గకుండా తీసి ప్రశంసలు అందుకున్నాడు. ఇక ప్రస్తుతం ప్రభాస్ తో సలార్ గా మరోసారి సెన్సేషన్ క్రియేట్ చేసేందుకు రెడీ అవుతున్నాడు ప్రశాంత్ నీల్. సలార్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి టీజర్ కూడా రిలీజ్ చేయలేదు కానీ సినిమా నుంచి బయటకు వచ్చిన కొన్ని ఫోటోలు మాత్రం అంచనాలు పెంచాయి. ప్రభాస్ కి కె.జి.ఎఫ్ రేంజ్ ఎలివేషన్స్ ఇస్తే మాత్రం సలార్ రికార్డులను ఆపడం ఎవరి వల్లా కాదని చెప్పొచ్చు. అందుకే ప్రభాస్ సలార్ గురించి రెబల్ ఫ్యాన్స్ కూడా చాలా ఎగ్జైటెడ్ గా ఉన్నారు.





BANK LOAN AVAILABLE

# KAKSHAYANI
## INFRA AND DEVELOPERS
కక్షాయని లో పెట్టుబడి మీ బంగారు భవిష్యత్తుకి రాబడి....

L.P.NO: NUDA APPROVED 34/2022 /1031

PROPOSED
NUDA & RERA
APPROVALS

## SRIVARI PRIDE
RESIDENTIAL PLOTS & VILLAS
@ Beside Srivari Villas, Near Pottepalem, Nellore.

## P.R. Enclave
RESIDENTIAL PLOTS & VILLAS
@ Opp. Govt. Polytechnic College,
Venkayya Swamy Ashramam, Nellore City.



*Beautiful Investments for Peaceful Life.....*

100 Acres DTCP Mega Housing Project
## Bhuvaneswar Heights
Phase - 1,2,3,4&5
@ Chinna Kandukur, Yadadri Bhongiri Dist. Hyderabad.

PREMIUM VILLA PLOTS

DTCP LAYOUT
TLP. No. 29/2019/DTCPO/YDRB



## Surabhi gardens-1&2
Farms & Resorts @ Kolanupaka - Hyderabad.



**Corporate Office :** # 3-6-317, 3rd Floor, SBH Colony, Above Telangana Grameena Bank, Near L.B. Nagar Metro Station, L.B. Nagar, Hyderabad.
**Branches in : Andhra Pradesh & Telangana** **Call : +91 79894 12945**

NCC Urban
43 years of Delivering Excellence

# Few flats left for lucky buyers.

All the towers are almost completed.
Getting Ready to move in condition soon.

3380 sft 4 BHK Luxurious flats with all premium facilities at fast developing location.

NCC URBAN ONE
@ NARSINGI CIRCLE

RERA No.: PO2400000379
For Blocks - 6, 8 & 12

Join with
1300+
happy families
Integrated township with gated community



One last special unit of 5 BHK Duplex, just left for the lucky owner @ Gardenia, Gachibowli

NCC Urban Gardenia
@ GACHIBOWLI

Toll-Free: 767-100-4000
saleshyd@nccurban.com | www.nccurban.com

Contact: 93907 82244, 99498 33255, 91001 77728

BANK LOAN AVAILABLE

LIGHTHOUSE PROPERTIES
PLOTS | APARTMENTS | VILLAS

# మీ జ్ఞాపకాలకు మొదటి అడుగు

Branches : Raidurgam - LB Nagar - Ameenpur
Hyderabad, Telangana, India 500032.

Plots at **Pharma City & Amazon Data Center, Hyderabad**

hmda Growing Global | DTCP APPROVED LAYOUT | TS RERA

## Glentree Pharma county
Residential Open Plots with Luxury Amenities @ Hyderabad Pharma City




Nandiwanaparthy
Pharma City, Amazon Data Center

| Total Area | Total Plots | Total Sizes |
|---|---|---|
| 36 acres | 504 | 165-638 sq.yd |

DTCP & RERA APPROVED
TLP NO : 334/2021/H RERA NO:P02400003880
TLP NO : 243/2021/HRO/HI RERA NO:P02400003881

## COSMOPOLIS
Residential Plots



Meerkhanpet
Pharma City, Amazon Data Center

| Total Area | Total Plots | Total Sizes |
|---|---|---|
| 25.25 acres | 298 | 167-467 sq.yd |

HMDA & RERA Final Approved
LP NO: 000054/LO/PG/HMDA/2021
RERA NO: P02400002643



## VILAASAM apartments

Ameenpur
BHEL - Chanda Nagar

2 BHK : 1100-1150 sft
3 BHK : 1500 sft

GATED COMMUNITY WITH CLUBHOUSE

| Total Area | Blocks | Floors | Flats |
|---|---|---|---|
| 1.5 Acres | 4 | Stlit + 5 | 140 |

HMDA & RERA APPROVED
RERA NO : P01100006116 P01100006117

Apartments at **Ameenpur, BHEL Hyderabad**



Manjunath Reddy Aadika
Managing Partner

CALL : +91-77 99 59 0007, +91-77 99 59 0009
#302, 3rd Floor, Supriya Estates, Behind MJR Magnifique, Prashanthi hills, Raidurgam circle, Hyderabad, Telangana, India 500032.